

మద్దూరు(ధూళిమిట్ట): లింగాపూర్‌లో వృద్ధుడిని ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ నాయకులు

అక్కన్నపేట : మండల కేంద్రంలో కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సాంబరాజు

కొమురవెల్లి : గురువన్నపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మిరుదొడ్డి: అల్వాలలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కొండపాక(కుకునూరుపల్లి): మంగోల్‌లో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

బీఆర్ఎస్ ప్రచార హోరు

ఆదివారం బీఆర్ఎస్ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. బీఆర్ఎస్ గెలుపు ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ... కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మోసపూరితమైన హామీలిచ్చి గద్దెనెక్కిన పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

- సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, మే 5

వర్గల్ : అంబార్‌పేటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బెజ్జంకి: దేవక్కపల్లిలో ప్రచారం లో బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్‌టౌన్: 13వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, నేతలు

చేర్యాలలో బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

ములుగు: ప్రచారంలో డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి

సిద్దిపేట : పట్టణంలోని 15 వార్డులో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

సిద్దిపేట : 5వ, వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ వినోద్ తదితరులు

తొగుట : ఎల్లారెడ్డిపేటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న కో-ఆప్షన్ సభ్యులు ఎండీ కలీమొద్దీన్

అక్కన్నపేట: ప్రచారంలో భాగంగా దుర్గమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

సిద్దిపేట టౌన్ : 33 వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు

గజ్వేల్‌లోని 13వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

గజ్వేల్ : ధర్మారెడ్డిపల్లిలో వృద్ధుడిని ఓటు అడుగుతున్న ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్ వెంకటేశంగౌడ్

కోహెడ : ధర్మసాగర్‌పల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

తెలంగాణకు బీఆర్ఎస్సే శ్రీరామరక్ష

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), మే 5 : తెలంగాణ ప్రయోజనాలు, హక్కులను కాపాడడంతో పాటు కేంద్రం నుంచి తెలంగాణకు దక్కాల్సిన వాట కోసం పోరాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్సేనని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మద్దూరు మండలంలోని లద్నూర్, ధర్మారం, మర్మాముల, సలాఖపూర్, నర్సాయపల్లి, గాగిళ్లాపూర్, వల్లంపట్ల, వంగపల్లి, ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి అసభ్యకరమైన రీతిలో వ్యాఖ్యలు చేస్తున్నాడని, రేవంత్‌కు ప్రజలు తమ ఓట్లతో బుద్ధి చెప్పాలని కోరారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్న భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

దరగిరి స్రవంతి పరశురాములుగౌడ్, వంగ భాస్కర్‌రెడ్డి, బొల్లు కృష్ణవేణిచంద్రమౌళి, గంగి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు బర్మ రాజమల్లయ్య, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగిటి కమలాకర్, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు గూడ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాళ్లు కర్ర అరుణ, పోగుల మమత, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, పీఏసీఎస్ డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

సిద్దిపేట : ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తున్న మార్నింగ్ వాకర్ అసోసియేషన్ సభ్యులు

హుస్నాబాద్‌టౌన్, మే 5 : ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని సంకల్ప స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వలస సుభాష్ కోరారు. హుస్నాబాద్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రధానమైన ఆయుధమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించు కోవాల్సిన అవసరం ఓటర్లపై ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన తెలిపారు.

సిద్దిపేటలో..

సిద్దిపేట, మే 5 : ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకొని ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలని మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువు రూబీ నెక్లెస్ రోడ్‌పై ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకొని దేశానికి బాధ్యతాయుతమైన ప్రభుతాన్ని ఎన్నుకునే బాధ్యత ఓటర్‌పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ సభ్యులు సంతోష్, శ్రీనాథ్, శివ, కిరణ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో..

దుబ్బాక, మే 5 : ప్రతి ఓటరూ తమ ఓటు హక్కును సద్వినియోగించుకోవాలని దుబ్బాక తహసీల్దార్ వెంకట్‌రెడ్డి సూచించారు. ఓటు హక్కు ప్రాధాన్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు దుబ్బాకలో 5కే రన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవో ప్రభుదాస్, సీఐ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలి

ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగి విధి నిర్వహణలో బిజీగా ఉన్నప్పటికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని దుబ్బాక సీఐ శ్రీనివాస్ కోరారు. దుబ్బాక ఐవోపీ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఆదివారం దుబ్బాక సీఐ శ్రీనివాస్ తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.

ఓటరు అవగాహన కోసం 5 కేరన్

హుస్నాబాద్, మే 5 : పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం ఓటర్ అవగాహన కోసం 5కే రన్ నిర్వహించారు. ర్యాలీని తహసీల్దార్ రవీందర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ రుక్మిణి, సీనియర్ అసిస్టెంట్ ఫర్వీజ్, ఎన్నికల శిక్షణ ట్రైనర్లు వాసుదేవరెడ్డి, చంద్రశేఖర్, సంపత్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి, చింతకింద శ్రీనివాస్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ : జెండా ఊపి 5కే రన్‌ను ప్రారంభిస్తున్న తహసీల్దార్ రవీందర్‌రెడ్డి

విద్యార్థినికి ప్రోత్సాహక బహుమతి

విద్యార్థినికి చెక్కు అందజేస్తున్న వైద్యుడు అశోక్‌రెడ్డి

బెజ్జంకి, మే 5 : మండలంలోని కల్లెపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన పబ్బతి అపరంజికి పదో తరగతి ఫలితాల్లో 9.5 జీపీఏ సాధించింది. ఆదివారం గ్రామానికి చెందిన దారం తిరుపతిరెడ్డి వైద్యుడు విద్యార్థినికి ప్రోత్సాహక బహుమతిగా రూ.10 వేల చెక్కును అందజేశారు. విద్యార్థిని కష్టపడి చదివి ఉన్నతురాలిగా ఎదగాలని కోరారు. చెక్కు అందించిన వారిలో దారం తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రథోత్సవం

రథోత్సవంతో పాల్గొన్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, మే 5 : సీతారామ ఉమామహేశ్వరుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఘనంగా గజ్వేల్ పట్టణంలోని పుర వీధుల గుండా రథోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రాంగణం నుంచి ప్రారంభమైన రథోత్సవం హనుమాన్ దేవాలయం మీదుగా కొనసాగింది. కార్యక్రమంలో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పల్లా పర్యటన

కొమురవెల్లి, మే 5 : నేడు (సోమవారం) కొమురవెల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని ఎంపీపీ తలారి కీర్తనాకిషన్ ఆదివారం తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

గజ్వేల్, మే 5: ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం ఎకనామిక్స్ బోధించేందుకు అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో ఎస్సీ, ఎస్టీలు 50 శాతం, బీసీ, ఓసీలు అయితే 55శాతం మార్కులతో పీజీ పూర్తి చేసి ఉండాలన్నారు. పీహెచ్‌డీ, నెట్ లేదా సెట్ పాసైన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈనెల 6న ఉదయం 11గంటలకు కళాశాలలో నిర్వహించే డెమోకు అన్ని జిరాక్స్ పత్రాలతో ఆసక్తి కలిగిన అభ్యర్థులు హాజరు కావాలని ఆయన కోరారు. వివరాలకు కళాశాలలో సంప్రదించాలన్నారు.

పరామర్శ

లింగుపల్లిలో డీజీఎఫ్ శంకర్‌ను పరామర్శిస్తున్న బక్కి వెంకటయ్య

మిరుదొడ్డి, మే 5 : దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జాతీయ కార్యదర్శి పెద్ద లింగన్నగారి శంకర్ తండ్రి పెద్ద లింగన్న గారి రాజయ్య ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. ఆదివారం లింగుపల్లిలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య డీబీఎఫ్ శంకర్‌ను పరామర్శించి, రాజయ్య మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, డీబీఎఫ్ నాయకులు తదితరులు ఉన్నారు.

తొగుటలో..

తొగుట, మే 5 : మండల కేంద్రంలోని ఇటీవల కూడవెల్లి వాగులో పడి మృతిచెందిన కాసర్ల మైసవ్వ(55) కుటుంబాన్ని కో-ఆప్షన్ సభ్యులు ఎండీ కలీమొద్దీన్ ఆదివారం పరామర్శించారు. రూ. 5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయనవెంట తొగుట మండల కేంద్ర మాజీ సర్పంచ్ పబ్బతి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్‌కుమార్, కాసర్ల పోచయ్య, శివరామణి నవీన్, ఎర్రోళ్ల మల్లేశం ఉన్నారు.

కారు బోల్తా : ఒకరికి గాయం

దుబ్బాక,మే 5 : దుబ్బాక మండలం తిమ్మాపూర్ శివారులో ఆదివారం మధ్యాహ్నం కారు అదుపుతప్పి బోల్తా కొట్టింది. సిద్దిపేటకు చెందిన రాకేశ్ తన కారులో పెద్ద నిజంపేటకు వెళ్తుండగా అదుపుతప్పి, చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. రాకేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 అంబులెన్సులో సిద్దిపేట దవాఖానకు తరలించారు.

కొమురవెల్లి 'మల్లన్న'కు భక్తుల మొక్కులు

చేర్యాల, మే 5 : కొమురవెల్లి మల్లికార్జున స్వామిని ఆదివారం సుమారు 12 వేల మంది భక్తులు ఆలయానికి వచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయవర్గాలు తెలిపారు. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి మొక్కులు చెల్లించుకోవడంతో పాటు మరికొందరు భక్తులు స్వామి వారి నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమాలలో ఈవో ఎ.బాలాజీ, ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్వాటకం లక్ష్మారెడ్డి, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, ప్రధానార్చకుడు మహదేవుని మల్లికార్జున్, డైరెక్టర్లు, సిబ్బంది, అర్చకులు భక్తులకు సేవలందించారు.

ముగిసిన ఆలయ కమిటీ పదవీకాలం

కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి ఆలయ పునరుద్ధరణ కమిటీ పదవికాలం ఆదివారంతో ముగిసింది. నాలుగు నెలల కింద 20 మంది సభ్యులతో కూడిన కమిటీని సంబంధిత దేవాదాయశాఖ నియమించింది. పునరుద్ధరణ కమిటీ స్వామి వారి బ్రహ్మోత్సవాల సమయంలో పని చేసింది. నాలుగు మాసాలకు పదవీకాలంతో కమిటీని ప్రభుత్వం నియమించడంతో కమిటీలో చోటు దక్కిన కొందరు మాత్రం స్వామి వారి ఉత్సవాలు, ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.

గంగరేగు చెట్టు వద్ద భక్తుల మొక్కులు